# ముత్యాల బ్రోచ్

—అడిగోపుల వెంకటరత్నం

నేను యింజనీరింగు చదవాలని ఎంతో కుతూహలపడ్డానో చదివి యిప్పుడు ఉద్యోగంలో చేరాక అంత నిరుత్సాహ పడిపోయాను

ఇంజనీరింగు పరీక్షలు పాసవ్వగానే యిప్పుడు పూర్తిగా ఉద్యోగంలో ఎప్పుడు చేర్తానా అని ఎదురు చూస్తుండేవాడిని పాసైన రెండు నెలలకే జూనియర్ యింజనీరుగా ఒంగోల్లో అపాయింటయ్యాను. ఉద్యోగంలో చేరిన యీ సంవత్సర కాలంలో కంటినిండా నిద్రలేదు ఒక్క రోజుకూడ విశ్రాంతి లేదు. చేసినప్పటికీ ప్లాన్సు; ఎస్టిమేట్సు; మార్కింగులు; కట్టడాలు, బిల్లులు వీటితోనే రాత్రింబవళ్ళు సరిపోతున్నాయి. అయినా మా ఇ. ఇ. (ఎగ్జిక్యూటివ్ యింజనీరు) రాక్షసుడు కాని వొక్కటే భయం రాక్షసులు మను మళ్ళీ పిల్చి రక్తం పీలుస్తారు. మా ఇ. ఇ. పిల్చినప్పుడంతా రక్తం పీలుస్తాడు ఏ మాట కామాడను కోవాలి ఇ. ఇ. అలా వుండక పోతే కంట్రాక్టర్లు మాత్రం వింటారా? యింజనీర్లని క్షమిస్తారా?

ఈ రోజు ఉదయాన్నే గూడూరు వెళ్ళి అక్కడ యింజనీరుతో సిమెంటు సంగతి చూసుకొని సాయంత్రం బస్సు గంటకు తిరిగివచ్చి రేపు కాంక్రీటు వేయించమన్నాడు మా ఇ. ఇ. నేను ఎలాగో కష్టపడి పూర్తిచేసుకొని ఒంగోలు బస్సెక్కాను. మాట మాటకి మా ఇ. ఇ. అర్జెంట్లు జ్ఞప్తికి రాసాగేయి ఆయన చెప్పిన టైము ప్రకారం దాని చండ శాసనుడు

బస్సులో జనం మాత్రం కనిపిస్తున్నారు. కాని కండక్టరు, డ్రైవరు లేరు. ఎండా కాలం. ఉక్కపోస్తూ వుంది. చెమట తో విసురుకొంటూ గడియారం చూసుకొంటూ ఎలా టైముకు చేరుకోవాలా అని భయపడు తున్నాను.

కండక్టరు వచ్చాడు, అందరికి టిక్కెట్లు యిచ్చాడు, ఎవరో పాసింజరు యేదో అడిగాడు కండక్టరు ఒక నిముషంలో టిక్కెట్లు వల్లించాడు ఆయన కిక్కురు మనలేదు. రూల్సు మనల్ని కిక్కురు మననిస్తాయా? ఎదురుగా నున్న కమ్మీమీద పంచెతో కొట్టాడు కండక్టరు. డ్రైవరు ప్రత్యక్షమయ్యాడు

బస్సు కదిలింది.

మావాళ్ళు పెళ్ళి చేసుకోమని నన్ను వొకటే గొడవ పెడుతున్నారు. పిల్లల్ని

చూడ్డానికి ... రోజు నాల్గు సార్లు వెళ్ళాను ఒక్కదానికి తలాతోక లేదు. ఆ మాటంటే పిల్లలతో కెందుకురా అన్నారు మా నాన్న. బోసిపట్టు ఉన్న చూసిన పిల్ల అంటది అవదేనా? నా అనుమానమే! ఈ ... పిల్లలు పట్టరేము ఎక్కడ పల్లనా ... మూర్తను చూసినంత వారకు నా ప్రాణం తీసిదమే

ఆనంద్ అదృష్టవంతుడు మరి ... ఆ ... మీకు తెలియదుగా మా డివిజన్‌లోనే జూనియర్ ఇంజనీరు నాకొకనెల జూనియరు నా ప్రక్కగదిలోనే వుంటు న్నాడు మా ఇద్దరికి స్నేహం బాగా కుదిరింది. పగిలోజు నాడు మొదటి సారి పిల్లను చూడ్డానికి వెళ్ళాడుదీ వచ్చిం ఒక ముహూర్తాలే వరుసాయి

అదృష్ట డ్రైవరింతస్పీడుగా నైపుణ్యంగా బస్సు తోల్తాడని అయన్ను చూస్తే ఎవరూ అనుకోరు అరె! ముందు పోతున్న లారీని స్పీడు తగ్గించకుండానే ఎంత చాకచక్యంగా ఓవర్ టేక్ చేశాడు

మట్టీ పచ్చటి పొలాలు పని చేస్తున్న కూలీలు దూరంగా రైలుకట్ట రోడ్డుకిరు ప్రక్కల చింతచెట్లు వాటివెనక తాటిచెట్లు. బస్సులో అందర్నీ ఒక్కసారి కలయ జూశాను కొంతమంది ఎంతో హాయిగా నిద పోతున్నారు డ్రైవర్ని చూశాను. ఆపై అక్షరాలు చూశాను పలానా సెక్షను క్రింద ప్రేలుడు సామగ్రి బస్సులో తీసుకొని రాబడుట నిషేధించబడినది టిక్కెట్టు లేని ప్రయాణికులు నూరు రూపాయలతో జరిమానార్హులు. పొగ త్రాగరాదు, కండక్టరు తాగుతున్నాడు

బస్సాగింది. అప్పుడే మనుషులు వచ్చాము! యిలా వెళ్తే ఒంగోలుకు సాయంత్రం నాలుగంటలకే చేరొచ్చు

ఇద్దరమ్మాయిలెక్కారు. కండక్టరు,

# వైద్య సలహాలు

-డా॥ జాస్త్యంగద్ద వీరాస్వామి.

ప్ర ... యం వెం ... ప్ర ... రాత్రి బూరుగడ్డ దేహంలోనులికి పురుగులుంటే హానికరమా? నివారణోపాయం ఏమి?

జ నులిపురుగులు ... ఎక్కువగా ప్రేగుల చివర భాగంలో వుంటాయి

గుదము దగ్గర దురద ఒకఅసంతృప్తి కలుగుతూంటుంది కాని చిన్నపిల్లల్లో, అప్పుడప్పుడు ఫిట్సులాగా రావచ్చు

చిన్నప్పుడు గోళ్ళు కొరుక్కునే అలవాటు ఉండిన నులిపురుగుల గ్రుడ్లు గోళ్ళలోపల భాగంలో (ఎక్కువగా చేతులు) ఉండి కొరికినపుడు కడుపులో ప్రవేశించి పెద్దవవుతాయి నివారణకు గోళ్ళను కొరకటం మానివేయాలి

పురుగులున్నప్పుడు వగరు కషాయం లాంటిది (వేప, దుమ్మ) త్రాగుతున్న 'ఎనిమా' లాగ తీసుకొన్న పురుగులు వచ్చిపోతాయి.

ప్ర: ఏ లర్ . నోరు చేదుగా ఉంటుట పటుత్వం తగ్గుటకు కారణాలు;

జ నోరు చేదు అనేది జ్వరంలో వస్తుంది అప్పుడు లాలాజలం స్రవించటం ఉండదు కాబట్టి

సాధారణమైన శారీరక పరిస్థితుల్లో, నోరు చేదుగా ఉండడు పటుత్వం తగ్గటానికి, నోరు చేదుగా ఉండటానికి సంబంధంలేదు.

మీరు ధర్మామీటరుతో, మీ శారీరక ఉష్ణత, ప్రొద్దున్న. సాయంత్రం చూచుకోండి జ్వరం ఉన్న వైద్యసలహాను పొందండి

డోరేం రైటు చెప్పాడు బస్సు కదిలింది వాళ్ళు కూర్చోడానికి చోటు లేదు ఒక మ్మాయి ప్రయాణీకుల కెదురుగా కండక్టరు దగ్గర నిలబడింది నీలం రంగు చీర అదే రంగు జాకెట్టు వాల్జడ అందులో ముద్ద బంతి పూలు ఒక చేతికి బంగారు గాజులు రెండవచేతికి స్క్వేర్ వాచీ, చెవులకు ముత్యాల డ్రాప్స్, మెడలో గొలుసు

ఆమె శరీరాన్ని బంగారాన్ని చూసి ఏది మేలిమో నేను తేల్చుకోలేకపోయాను ఇంత కాలం అందానికొక ప్రతిరూపం ఏమిటో నిర్ణయించుకోలేని నేను ఆమెను చూశాక అందమంటే నొక నిర్వచనం యేర్పడింది శిల్పులు యిలాంటి అందం చూడబట్టే అలాంటి ఖజురహోను మలచ గలిగారు ఆమెకు నిండా పదహారేళ్ళుండవు చేతుల్లో ఎడెనిమిదినెలల అబ్బాయి కేరింతలు కొడ్తున్నాడు అప్పుడే పెళ్ళై బిడ్డ కలిగాడా? నాకు నమ్మకం కలగడంలేదు నిదర్శనంగా బిడ్డ చేతుల్లో వుంటే నమ్మకం కలగ లేదంటా వేంటి అన్నాడు ఆత్మారాముడు వాడంతే. నాకెప్పుడూ భిన్నంగా ఆలోచించడమేగా పని. ఈమె పేరు తెలియదుగా అప్సరస అంటే బాగుంటుంది

రెండో అమ్మాయి డ్రైవరు దగ్గరగా నిలబడింది అప్సరసకంటే రెండేళ్లు పెద్ద దాదాపు వొకే పోలికలు కాని అప్సరసలో వున్నంత ఆకర్షణ ఆమెలో లేదు లేకంటానికి కారణం లేదు, కాని అప్సరస ప్రక్కనే నిలబడివుంది, కాబట్టి ఆమె అందం పరిగణనలోకి రాకుండా పోయింది ఒంటరిగా ఆమెను చూస్తే అందగత్తె కిందే లెక్క పిల్లిద్దరూ అక్కాచెల్లెళ్ళే! తిరుగులేదు అప్సరస చేతుల్లో వున్న అబ్బాయి యీమె బిడ్డ కాబోలు అయితే అప్సరస ఎందుకెత్తుకొనివుంది? ఎంతైనా చెల్లెలుగదా! నాకు నమ్మకం కుదరడంలేదు మనస మస్సెప్పుడూ మన అభిరుచుల కనుగుణ్యంగా [illegible] వాలని అభిప్రాయపడ్డాము కదా

బస్సులో మేల్కొనివున్న వాళ్ళంతా వీళ్ళను చూస్తున్నారు

వీళ్ళంతా చూడ్డం వాళ్ళు గమనిస్తున్నారు.


అప్సరస వాళ్ళక్కయ్య మెడల్లో తాళి బొట్టుకోసం వెతికాను లాభం లేకపోయింది. పూర్వకాలంలో తాళిబొట్టు అందరికి కనిపించే టట్లు వేసుకొనేవారు ఈ కాలంలో అందరికి కనిపించకుండా చేసుకుంటున్నారు

అప్సరస డబ్బిచ్చి యేదో వూరి పేరు చెప్పింది నాకు వినపడలేదు కండక్టరు తల వంచుకొని టిక్కెట్లు కొడ్తున్నాడు అబ్బాయి అప్సరస చేతుల్లో నిలవడంలేదు బస్సులో వాళ్ళందరిని చూసి నవ్వుతున్నాడు చేతులు కాళ్ళు అర్థం లేకుండా వూపుతున్నాడు. కండక్టరు జుట్టు పట్టుకొని లాగాడు "వున్న నాలు గెంట్రుకలు నువ్వులాగేస్తే రేపు నా మనవడు లాగడానికి వుండవు నాయనా" అంటూ ముద్దుగా పంచ్‌తో అబ్బాయి బుగ్గను తట్టాడు పిల్లాడు బోసినవ్వు నవ్వాడు అది చూసి కండక్టరు నవ్వాడు నవ్వులు వొకటే ఐనా వాటి అర్థాలు వేరు వయస్సు కూడ చాల పెదది లేదే అప్పుడే కండక్టరుకు పళ్ళూడి పొయ్యాయా!

నేను తినేసేటట్లు చూడ్డం అప్సరస గమనించి తలవంచుకొని డ్రైవరు వైపు మళ్ళింది. నా కామె ముత్యాల డ్రాప్స్ కనుపించలేదు. అయ్యో! యిటు తిరుగు దేవీ! ఆ ముత్యాల డ్రాప్స్‌ని చూడనీ అవును ఎవరూ గుర్తు రాలేదు ఆఁ.. మొన్న ఒంగోల్లో కంట్రాక్టరు భార్య ముత్యాల డ్రాప్స్ పెట్టుకొని వుంటే చూశాను డ్రాప్స్ అందంగా వుండవని అభిప్రాయ పడ్డాను కాని నా అభిప్రాయంయిప్పుడు తారుమారైంది అప్సరస డ్రాప్స్ పెట్టుకొని వుంటే ఎంత అందంగా వుంది!

నా ముందున్న సీట్లో ముగ్గురు సన్నపాటి

న్యూయార్కు జూలాజికల్ సొసైటీ లోని [illegible] ప్రతిరూపం



శృంగారం వేంకటాచార్య, హైదరాబాద్ 24

ఆడాళ్ళు కూర్చొనివున్నారు. వాళ్ళు సర్దుకొంటే అప్సరసకు సీటు యివ్వొచ్చు. అలాంటి మనస్తత్వం మనలో వుంటే ఆంధ్రలో యింత వేర్పాటు వుద్యమం వుండేదా?

ఆమె కూర్చోకూడదు కూర్చుంటే నేనెలా చూడగలను కాని ఆ అబ్బాయి ఎగిరే ఎగురులకు అప్సరస వాణ్ని పట్టుకొని నిలబడాలంటే కష్టంగావుంది. వాళ్ళకర్మయ్య మాత్రం యిదేమి పట్టనట్లు ముందుకుచూస్తూ నిలబడివుంది.

బస్సాగింది. రైలుగేటేసివుంది

కండక్టరు బస్సు దిగి వెనక్కెళ్ళాడు నే నెళ్ళి మనుదోట్లో ఎక్కిన అమ్మాయి లెక్కడకు టికెట్టు కొన్నారని అడిగాను మెల్లిగా కండక్టర్ని కావలికని చెప్పాడు.

రైలు వెళ్ళింది, బస్సుకదిలింది

పిల్లవాడు అప్సరస నోట్లో వేళ్ళు పెట్టి పకపక నవ్వుకున్నాడు. అప్సరస పట్టరాని సంతోషంతో పిల్లవాని నోట్లో నోరు పెట్టి గట్టిగా అదిమి ముద్దు పెట్టుకొంది వాడికి వూపిరాడ లేదు. కళ్ళుమూసుకొని రెండు చేతుల్తో ముక్కును నలుపుకోసాగాడు. ఎవరూ పిల్లలనోట్లో నోరు పెట్టి పెద్దవాళ్ళు ముద్దు పెట్టుకో కూడదని చెప్పింది? ఆ . జర్మను సైంటిస్టు యిలాంటి పిల్లవాడుంటే ఆయినలా ముద్దు పెట్టుకోకుండా వుంటాడా? నాకు నమ్మకం కుదిరడం లేదు

నెల్లూరు బస్టాండులో బస్సాగింది డ్రైవరు వెనక సీట్లో ముసలామె దిగింది. అప్సరస

అక్కయ్య ఆసీట్లో కూర్చుంది. నా ముందు సీట్లో వాళ్ళామె దిగింది. అప్సరస అబ్బాయితోపాటు అక్కడ కూర్చుంది. నా ప్రక్కనున్న యిద్దరు దిగిపోవడంతో నేనొక్కడనే ఆ సీటు మొత్తానికి. నెల్లూర్లో ఎవరూ పాసెంజర్లు ఎక్కలేదు.

నెల్లూరు దాటాక బస్సు అతివేగంగా పచ్చని పొలాల మధ్య దూసుకుపోసాగింది.

"ఏమండీ! వీక్లీ యిస్తారా?" అడిగింది అప్సరస. ఆమె అడిగింది నన్నేకాదోనని కొంతసేపు తికమకపడ్డాను. కాని మళ్ళీ అడగడంతో నేను గాల్లో తేలిపోతూ వీక్లీ యిచ్చాను. చదువుకోసాగింది. నేను తలవంచుకుని యింగ్లీషు పేపరు చదవసాగాను. అప్సరస ఒడిమీదున్న అబ్బాయి రెండు చేతులలో జుట్టు పట్టుకొని లాగి చప్పట్లు చరిచి నవ్వసాగేడు. చెదిరిపోయిన క్రాపును రెండు చేతులతో సరిచేసుకొని నవ్వాను. అప్సరస యిది గమనించి కోపంగా "రవీ! మరీ యెక్కువగా వుంది నీ అల్లరి. దెబ్బలు పడతాయి" అని వాడిని కసిరి నావైపు తిరిగి "క్షమించండి. అబ్బాయి తెలియక చేశాడు" అంది.

"చిన్నపిల్లలు అల్లరి చేస్తుంటేనే ముద్దుగా వుంటుందండీ!" అన్నాన్నేను నవ్వుతూ.

"అక్కయ్యా! నీ కుమారుడు తెగ అల్లరి చేస్తున్నాడమ్మా తీసుకో" రెండు సీట్లు ముందున్న అక్కయ్యకు అబ్బాయిని అందించింది.

అబ్బా! యింతసేపు గుండెల మీదున్న భారం తొలగిపోయింది. మనస్సులోని వేయి ఆలోచనలొక్కసారి తగ్గాయి. అప్సరసకు పెళ్ళికాలేదు. ఆ అబ్బాయి వాళ్ళక్కయ్య బిడ్డ. అయ్యో! యీ బస్సులో దేవుడి వరం లేదేమి! వుంటే నమస్కరిద్దునే.

ఈమెను పెళ్ళి చేసుకోవడం వల్ల నాకు కలిగే ఫలితం ఎంత? ఏమీ లేదు. వుంది! నేనామెను పెళ్ళిచేసుకొంటాను. ఎవరో ఏ కులమో. అసలు నా బోటివాడికి యిస్తారో లేదో! నాకేంతక్కువ? ఆస్తుంది. చదువుంది. గౌరవమైన వుద్యోగం వుంది. అందగాణ్ణి. అమ్మాయికి యిష్టం వుండకపోవచ్చు? ఎవరినైనా ప్రేమించి వుంటే? ఏకేక్కా! ఆః ఎన్ని ప్రేమలు విఫలమైపోలేదు. మన ప్రయత్నం మనం చెయ్యాలిగా. వాళ్ళ పెద్దవాళ్ళతో మాట్లాడితే ... ఎదుట పడ్డాయి.

క్రిందకు చూశాను. అప్సరస జడ సీటు దాటి క్రిందకు వ్రేలాడుతూంది. ఆ వెంట్రుకలను చూస్తుంటే రెండు జడలు వేసుకోవచ్చనిపించింది. కాని ఒక్కజడే యీమెకు బాగుంటుంది.

కావలి యిక రెండు మైళ్ళే. అక్కడ వీళ్ళు దిగిపోతారు. ఏం చెయ్యాలి? నేనూ దిగుతాను. వాళ్ళకు తెలియకుండా వాళ్ళను వెంబడించి యిల్లు కనుక్కొంటాను. ఒకవేళ కావలి ప్రక్కన యేదైనా పల్లెటూరైతే ఏం చెయ్యాలి?

జ్ఞాపకం వచ్చింది. చంద్రమౌళి పి. యు. సి లో నా క్లాసుమేటు. వాడిది కావలి. నేను యింజనీరింగులో చేరిన తర్వాత మూడు నాలుగు సంవత్సరాల వరకు మామధ్య ఉత్తరాలు నడిచాయి. వాడింటి అడ్రసు గుర్తుంది. చదువుమానేసి వ్యవసాయం చేయిస్తున్నాడు. వాడింటికి వెళ్ళి వీళ్ళను గురించి కనుక్కోవాలి. ఎటొచ్చి కావలి అయితేనే వాడు కనుక్కోగలడు. ప్రక్కన పల్లెటూరైతే ఎలా తెలుస్తుంది? కొంపదీసి వీళ్ళది మనకులం కాదు గదా! బంధువుల యింటికి వస్తున్నారేమో! యింత అందంగా వుంది ...... అప్పుడేటూగా వున్న వీళ్ళలా పల్లెటూరికి చెందుతారు? నాకు నమ్మకం కుదరడంలేదు. వీళ్ళది కావలే

ట వుంటుంది చంద్రయోళిని కలుసుకోవాలి వీళ్ళవెంట యిప్పుడు కావల్లో దిగాలి

ఐదు గంటలకు రావాలి, సాయంత్రం బ్రిడ్జి స్లాబు కాంక్రీటు వెయ్యాలి అన్నీ రడీగా వుంచమని కంట్రాక్టరుతో చెప్పాను త్వరగా పూర్తవడానికి ఎక్కువ మందికూలీలను పెట్టమనికూడా చెప్పాను మీరు రాకపోతే అతనికి చాల నష్టం జరుగుతుంది అదీకాక మనం చెప్పే మాటలు యింకో రోజువాళ్ళకు నమ్మకం కలగవు ఇ ఇ మాటలు గుర్తొచ్చాయి వస్తేపోను ఏం చేస్తాడు ఎమైనా చెయ్యగలడు సమయం దొంగ్గానే రాస్పెనియల్ రిపోర్టు చెడగొట్టగలడు చార్జిషీటు యివ్వగలడు వుద్యోగం తీసేయించగలడు పోతే పోని వెధవవుద్యోగం, పోతేయిప్పుడు నా స్వప్నాలన్నీ పేకమేడల్లై పోవూ! అదీ విశేషం!

బస్సాగింది. అప్పటిక వాళ్ళక్కయ్య దిగాడు డ్రైవరు రైటు చెప్పాడు

"కండక్టరుగారూ బస్సాపండి నేనూ దిగాలి"

"యిది కావలి సార్! మీది ఒంగోలు టిక్కెట్టుగదా!"

మా మాటలు విని అప్సరస చిన్నగా నవ్వింది అలాంటి నవ్వు నేనెక్కడ చూశాను ఎక్కడా చూళ్ళేదు అసలు ఎవరూ అలా అందంగా నవ్వలేరు

నే నీలోకంలోకి వచ్చేసరికి బస్సు చాల వేగంగా పోతూంది యాంత్రికంగా నా సీట్లో కూలబడ్డాను వెనుక్కి తిరిగి వాళ్ళు కనుపించినంతవరకు చూశాను రెండ్రోజుల తర్వాత శెలవు చూసుకొని కావలి వచ్చి చంద్రహాసతో మాట్లాడి పెళ్ళి సంగతి తేల్చుకోవాలి

నాలుగున్నర గంటలకు బస్సు ఒంగోలు చేరింది నేరుగా ఇ. ఇ యింటికి వెళ్ళాను

"అన్నీ రడీగా వుంచమని కంట్రాక్టరుకు చెప్పాను మీరెళ్ళి షైటింగ్ ఆరంభిస్తే కాంక్రీటు మొదలు పెట్టండి నేను రాత్రి తొమ్మిదింటికి వస్తాను" అన్నాడు ఇ ఇ

సైటుకు వెళ్తూ దార్లో వున్న నా గదికి వెళ్ళాను పక్క గదిలో ఆనంద్ ప్రయాణమై పెట్టె సర్దుకుంటున్నాడు నన్ను చూసి "మీకోసం ఎదురు చూస్తున్నాను మానాన్న యీరోజు వుత్తరం వ్రాశాడు యీనెల ఇరవై రెండవ తారీఖున ముహూర్తం పెట్టుకొన్నారట. యీరోజు మంచిరోజని యిప్పుడే రమ్మన్నారు మూడ్రోజుల్లో టెలిగ్రాం యిస్తారు వెళ్తున్నాను శేషు మీకు వెడ్డింగ్ కార్డ్ పంపిస్తాను. మన వాళ్ళందరికి పంపవలసి వుంది పది రోజులే వుంది కాబట్టి నేనెక్కడికి వచ్చి యిచ్చి వెళ్ళాలంటే కష్టం" ఎంతో వుత్సాహంగా చెప్పాడు

"ఇ ఇ గారితో చెప్పి వెళ్తున్నావా?"

"చెప్పాను."


యిక మాట్లాడానికి నాకు టైము లేదు బస్సు వెళ్ళడానికి అతనికి టైము కావస్తూంది.

"విష్ యు బెస్టాఫ్ లక్" కరచాలనం చేశాను

"మీ వివాహానికి రెండ్రోజులు ముందు రావాలి యిది నా అభ్యర్థన"

"అలాగే!" సెలవు తీసుకొని వెళ్ళాను

నేను ఒంగోలుకు వచ్చిన నాటినుండి రోజూ కావలి పోదామనుకొంటూనే వీలు పడక పోలేకపోయాను ఆనంద్ పెళ్ళి యిక ఐదు రోజులుందనగా యిన్స్పెక్షన్ కమిటీ మా ఆఫీసుకు వచ్చింది ఆ వార్త వినగానే నెలవుకూలబడి పోయాను వాళ్ళు వచ్చారంటే యిరవై రోజులు పోరు అ బాధ్యతంతా ఇ ఇ నా మీదే వేశాడు మోసే గాడిదకే ఎక్కువ బరువు వన్నట్లు! నాలో ఏదో లోకముంది ఎందుకు ఇ ఇ అన్ని పనులు నాకే పురమాయిస్తాడు!




# 15. కాలు నరకాలి

శరీరంలో ఏ భాగానికైనా రక్త ప్రసారం ఆగిపోతే ఆ భాగం నల్లబడి సన్నబడి పోతుంది దీనినే 'గాంగ్రీన్' అంటారు ముఖ్యంగా రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టటంవల్ల లేదా ఒత్తిడి జరగటంవల్ల యిలా జరుగుతుంది, రక్త ప్రసారం పెంచేమందులతో ప్రయత్నించినా ఒకరోజులోఏమార్పు రాకపోతె ఆ భాగాన్ని తీసివేయాలి ముఖ్యం ఈజబ్బు కాలికి వస్తుంది కాలివేలు ఏఒక్కటి నల్లబడినా పాదం మొత్తం తీసివేయాల్సి వుంటుంది పాదం మొత్తం నల్లబడితే మోకాలి వరకు తీసివేయాలి ఇంకా అవసర మయితే తొంటివరకు తీసివేయాల్సి వుంటుంది ఎంతవరకుతీసివేయాల్సింది డాక్టర్లు నిర్ణయిస్తారు చాలామంది యిలా కాళ్ల తీసివేయటానికి అంగీక రించరు, వేలికి జబ్బయితే కాలు వరకు ఎందుకు అని అడుగుతారు కాలం వెళ్లబుచ్చుతారు ఫలితంగా కాలంతా తీసివేయాల్సి వస్తుంది కొన్ని సమ యాల్లో రక్తప్రసారం కాలుద్వారా పొట్టలోకూడా లేకుండాపోతే అప్పుడు ఆపరేషన్ చేయటానికి లేదు ఏ సమ యంలోనైనా డాక్టరు కాలు తీసివేయా లన్న సలహాయిస్తే వెనుకాడకండి అంతకుమించి చేయగలిగిందేమి లేదు

---

సకాలంలో నెరవేరుస్తానన్న నాకు నమ్మకం కుదరడంలేదు

ఆనంద్ పెళ్ళిని గురించి నా వూహాలు తారుమారయ్యాయి. పెళ్ళికి రెండురోజులు ముందెళ్ళి పెళ్ళి హడావిడంతా చూడాలని. నేనీమధ్య కుట్టించిన స్నఫ్ కలర్ సూటేసు కొని ముచ్చటగా ముస్తాబై జనంలో తిరగా లని చదివింపులప్పుడు అందరిమధ్యలోంచి ఠీవిగా నడిచివెళ్ళి నేను నిన్న కొన్న వుంగరం ఆనంద్‌కు యివ్వాలని అడాళ్ళం దరు ఆశ్చర్య పడేటట్లు.. నో నో యీర్ష్య పడేటట్లు మొన్న కొన్న ముత్యాల డ్రాప్స్ పెళ్ళి కూతురుకు యివ్వాలని... యింకా ఎన్నో ఎన్నో! అసలు వుద్యో గస్తుడు భవిష్యత్తునుగూర్చి కలలు కన కూడదు అనాడు అప్సరస పెట్టుకొన్నటు వంటి ముత్యాల డ్రాప్స్‌కోసం ఎంత శ్రమ పడి కొన్నాను యింతకీ ఆమె ఎలా వుంటుందో? ఆమె అందానికి యివి సూటౌ తాయో లేదో! యిక నాకు తెలిసిన వాళ్ళ కెవరికి పెళ్ళి జరిగినా ముత్యాల డ్రాప్సే ప్రెజెంట్ చేస్తాను.

పెళ్ళి రెండ్రోజు లుందనగా ఇ ఇ ! అడిగాను. నాకే మనస్కరించలేదు అడగ

బంటే ఎందుకంటే నేను వెళ్తే యిన్స్పెక్షన్ కమిటీ మొదలకుండా కూర్చోవాల్సిందే మళ్ళీ నేను తిరిగి వచ్చేంతవరకు

రెండురోజులు ముందెళ్ళితే కమిటీకి యిబ్బంది అవుతుంది పెళ్ళిరోజు పుదయాన్నే వెళ్ళి రాత్రికి వస్తున్నాను ఇ ఇ అందుకే సంతోషించి వొక్క క్షణంకూడ అక్కడ నిలబడకుండా వచ్చేశాను మళ్ళీ ఆయన నిర్ణయం మారుతుందేమోని

పుదయాన్నే అర్జంటు ఆఫీసు పనులు చూసుకొని నే నెళ్ళేసరికి మధ్యాహ్నం రెండు గంటలైంది అప్పటికి పెళ్ళి పూర్తై రెండు గంటలైంది వధూవరులున్న గది దగ్గరకు నన్నొక అబ్బాయి తీసుకెళ్ళి ఆనంద్‌ని పిలిచాడు ఆనంద్ బయటకువచ్చి నన్ను చూసి సంతోషంతో కౌగలించుకొని "రెండ్రోజులు ముందు రమ్మంటే పెళ్ళైన తర్వాత రెండు గంటలకు వచ్చారా? మీకోసం ఎదురు చూస్తూవుండినాను" అన్నాడు.

నా యిబ్బందులన్నీ చెప్పి "మీకోసం యీ పుంగరం తెచ్చాను" అని అతని వ్రేలికి తొడిగాను చక్కగా అమరింది. ఆనంద్ నా సెలక్షను మెచ్చుకొన్నాడు

'మీ శ్రీమతి కోసం యివి ప్రత్యేకంగా తెచ్చాను" ముత్యాల డ్రాప్స్ అతనికి యివ్వబోయ్యాను

నో నో మీకు పరిచయం చేస్తాను. మీరే స్వయంగా యివ్వండి" అంటూ నన్ను లోపలకు తీసుకెళ్ళాడు. అటు తిరిగివున్న ఆమె అలికిడి కాగానే యిటు తిరిగింది ఆమెను చూశాను. నన్నెవరో అధఃపాతాళానికి త్రోసేశారు మెదడు మొద్దుబారింది పూరికే చూస్తుండి. పోయాను ఆమె ఎవరో కాదు .. ఆ నాటి అప్సరస. నన్నెరగనట్లే ఆమె వుండి పోయింది. కాదు వుండి పోడానికి ప్రయత్నించింది.

"వీరు నా మిత్రులు.... పేరు శ్రీనివాస్. మా డివిజన్లోనే జూనియర్ యింజనీరు. ఒంగోల్లో యిద్దరం ప్రక్క ప్రక్క గదుల్లో వుంటున్నాము యింత క్రితం వొక మంచి మిత్రుడు మన వివాహానికి రాలేదని మీతో అన్నానే వారే వీరు" అని పరిచయం చేశాడు ఆనంద్

ఆమె నమస్కరించింది. నేను ప్రతి నమస్కారం చేశాను

"మీ కోసం తెచ్చాను" అని ముత్యాల డ్రాప్స్‌ని ఆమె కందించాను ఆమె తీసుకొని తన చెవులకున్న ఆ నాడు నే చూసిన డ్రాప్స్‌ని తీసేసి యివి పెట్టుకో సాగింది.

నేను యిక అక్కడ వొక్క క్షణంకూడ వుండలేక పోయాను ఆనంద్ నన్నా రోజు వుండమని ఎంత బ్రతిమాలినా వుండకుండ ఇ ఇ రాత్రికి రమ్మనాడని చెప్పివచ్చేశాను.

యిక పదిరోజులుపోతే ఆనంద్ ఒంగోల్లో కాపురం పెడ్తాడు అప్పుడప్పుడు వాళ్ళింటికి పోవాల్సి వస్తుంది. లేక బజార్లో కనుపించవచ్చు వొకవూళ్ళో వుద్యోగం చేస్తూవుంటే వొకరి కొకరం కనపడక పోతామా? నేను ఒంగోల్లోనే వుంటే మామూలు మనిషిని కాలేను. ఏం చెయ్యాలి? ఒంగోలునుండి మార్చుకోవాలి మార్పు జరిగితేకాని కాస్త మనశ్శాంతి కలుగదు

మర్నాడెళ్ళి నన్ను శింగరాయకొండ మార్చమని ఇ ఇ ని అడిగాను. ఆయన వొప్పుకోలేదు, కారణం అడిగారు సరైన కారణం చూపలేకపోయాను. వూహూ.. సమయానికి సరైన కారణం ఆలోచించలేక పోయాను.

"మీరు మార్చకపోతే రాజీనామా యిచ్చేస్తానండి" అన్నాను దృఢంగా. ఏమనుకొన్నాడో యేమో సరే వారంరోజుల్లో మారుస్తానన్నాడు, అలాగే మార్చేశాడు.

★